జగనన్నను మళ్లీ సీఎం చేసుకుందాం

- ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి


వ్యవసాయ కూలీలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి


గార్లదిన్నెలో పాదయాత్రకు సంఘీభావం తెలపడానికి వచ్చిన జనం

పెద్దపప్పూరు: మూడున్నరేళ్లలో సంక్షేమ పథకాల ద్వారా ఏ గడపకూ ఎంతమేర జగనన్న లబ్ధి చేకూర్చాడన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించి వచ్చే ఎన్నికల్లో జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకుందామని తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ప్రజలను కోరారు. శనివారం ఐదవ రోజు ప్రజా సంక్షేమయాత్ర కొట్టాలపల్లిలో ప్రారంభమై పసలూరు, గార్లదిన్నె, బొందలదిన్నె వరకు సాగింది. ఆయా గ్రామాలకు చెందిన మహిళలు హారతిచ్చి ఘనస్వాగతం పలికారు. పసలూరు వద్ద రోడ్డుమార్గాన వెళుతున్న సమయంలో బంతిపూలను కోస్తున్న కూలీల చెంతకు ఎమ్మెల్యే వెళ్లి ఆప్యాయంగా పలకరించారు. ఈసందర్భంగా ఆయన వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేశారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. మరోసారి సంక్షేమ పాలన కావాలంటే జగనన్నను ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గార్లదిన్నెలో నందిని అనే బాలిక తనపుట్టిన రోజు సందర్భంగా తమ ఇంటికి వచ్చి కేక్ కట్ చేయాలని ఎమ్మెల్యేను అడగ్గా ఆయన స్వయంగా వెళ్లి కేక్ కట్‌చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. సంక్షేమ పాదయాత్రకు యాడికి, పెద్దవడుగూరు, తాడిపత్రి మండలాల కార్యకర్తలు తరలివచ్చి తమ సంఘీభావాన్ని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధిహామీ పథకం రాష్ట్రకౌన్సిల్ సభ్యుడు వేమనాథ రెడ్డి, ఎంపీపీ రామ్మూర్తి రెడ్డి, వైస్ ఎంపీపీ రామిరెడ్డి, జిల్లా పార్లమెంటు జనరల్ సెక్రటరీ రవిప్రసాద్ రెడ్డి, ఎంపీటీసీ నాగవేణి, సర్పంచు హేమసుందర్ రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు హాజీవలి, మండల యూత్ కన్వీనర్ కమాలాకర్ రెడ్డి, గార్లదిన్నె సింగిల్ విండో అధ్యక్షుడు అమర్‌నాథ రెడ్డి, మండల నాయకులు ముచ్చుకోట అమర్నాథరెడ్డి, నామనాంకపల్లి రఘునాథరెడ్డి, పసలూరు పురుషోత్తం, లక్ష్మీరంగయ్య,వీరాంజి, రవి, గార్లదిన్నె నారాయణ రెడ్డి, నాగభూషణరెడ్డి, కేశవ రెడ్డి, కొండారెడ్డి, జొన్నకుంట లక్ష్మీనారాయణ రెడ్డి, బొందలదిన్నె రాఘవరెడ్డి, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు బొందలదిన్నె నుంచి ప్రారంభం

ఆదివారం బొందలదిన్నె గ్రామం నుంచి పెద్దయక్కలూరు, కొండాపురం, చెర్లోపల్లి వరకు సంక్షేమ యాత్ర కొనసాగనున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు పేర్కొన్నాయి.

క్లుప్తంగా

బెంగళూరులో పింఛన్ అందజేత


బెంగళూరులో పింఛన్ అందజేస్తున్న నరేంద్ర

శింగనమల: మదిరేపల్లి వాసి బెంగళూరులో ఉండటంతో అక్కడికెళ్లి పింఛన్ సొమ్ము అందజేశాడు వెల్ఫేర్ అసిస్టెంట్. వివరాలు.. గ్రామానికి చెందిన మంగల శ్రీదేవికి కాలు విరగడంతో బెంగళూరులోని కుమార్తె వద్ద ఉంటోంది. విషయం తెలుసున్న ఎడ్యుకేషన్, వెల్ఫేర్ అసిస్టెంట్ సాకే నరేంద్ర శనివారంఅక్కడికెళ్లి పింఛన్ సొమ్ము అందించాడు. విషయం తెలుసుకున్న ఎంపీడీఓ నిర్మలాకుమారి, సర్పంచ్ సుభాషిణి అభినందించారు. ఎడ్యుకేషన్, వెల్ఫేర్ అసిస్టెంట్‌ను అభినందించారు.

గ్యాస్ ధరలు తగ్గించాలని నిరసన

గుత్తి: పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ గుత్తిలో శనివారం సీపీఎం నాయకులు, కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. సీపీఎం మండల కార్యదర్శి రామకృష్ణ, జిల్లా నాయకురాలు నిర్మల, మండల నేత రేణుక ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు గాంధీ సర్కిల్ వద్ద గ్యాస్ సిలిండర్లు పెట్టి నిరసన వ్యక్తం చేశారు.

విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు


బహుమతుల పొందిన విద్యార్థులతో ఇన్నర్‌వీల్ క్లబ్ సభ్యులు

గుంతకల్లు రూరల్: వరల్డ్ వైల్డ్ లైఫ్ డేను పురస్కరించుకొని ఇన్నర్‌వీల్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం తిమ్మాపురం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. పాఠశాలలో 4,5 తరగతులు చవువుతున్న విద్యార్థులకు పోటీలు నిర్వహించిన అనంతరం వారిలో ప్రతిభ కనబరచిన 70 మంది విద్యార్థులకు వాటర్ బాటిల్స్ అందజేశారు. కార్యక్రమంలో ఇన్నర్‌వీల్ క్లబ్ ప్రెసిడెంట్ త్రిశాల బన్సాలీ, పాఠశాల హెచ్‌ఎం గణేష్ తదితరులు పాల్గొన్నారు.

భూ వివాదంలో ఇరువర్గాల ఘర్షణ


ఘర్షణలో గాయపడిన వ్యక్తులు

గార్లదిన్నె: కొప్పలకొండలో భూ విషయంలో ఇరు వర్గాలు ఘర్షణ పడ్డారు. పోలీసుల వివరాల మేరకు.. గ్రామానికి చెందిన నారాయణప్ప,భాస్కర్ మధ్య కొంత కాలంగా భూతగాదా ఉంది. దీనిపై కోర్టులో కేసు నడుస్తోంది. అయితే ఇరు వర్గాలు శనివారం భూమిలోకి వెళ్లి వ్యవసాయ పనులు చేస్తుండగా వాదులాడుకొని ఘర్షణ పడ్డారు. ఘటనలో ఇరువర్గాలకు చెందిన నారాయణప్ప, షన్ముఖి, నందిని, అంబికా, భాస్కర్, హరి, హనుమన్న, శ్రీనివాసులుకు రక్తగాయాలయ్యాయి. వెంటనే స్థానికులు వారిని 108లో అనంతపురం తరలించారు. పోలీసులు ఆసుపత్రికి వెళ్లి ఇరువర్గాల నుంచి ఫిర్యాదు స్వీకరించారు.

క్రీడలతో స్నేహ సంబంధాలు


కబడ్డీ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు

యాడికి: క్రీడలతో స్నేహ సంబంధాలు మెరుగుపడతాయని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు అన్నారు. శివలక్ష్మీ చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సూచనల మేరకు శనివారం రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలను నిర్వహించారు. పోటీలకు 40 టీములు హాజరయ్యాయి. బొంబాయి రమేష్ నాయుడు, ఉప సర్పంచు కాసా చంద్రమోహన్, ఆలయ కమిటీ చైర్మన్ బొంబాయి రామిరెడ్డి, ఎంపీటీసీలు వెంకటనాయుడు, నాగరాజు, రామ్మోహన్, వెంకటరాముడు, వార్డు మెంబర్ తిరుపతి క్రీడాకారులను పరిచయం చేసుకొని పోటీలను ప్రారంభించారు. హాజరైన క్రీడాకారులకు బొంబాయి రమేష్‌నాయుడు తన సొంత నిధులతో క్రీడాకారులకు క్రీడా సామగ్రి పంపిణీ చేశారు. చెన్నకేశవ స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు.

పోలింగ్ బూత్ పరిశీలన


పోలింగ్ బూత్‌ను పరిశీలిస్తున్న అధికారులు

యాడికి: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ బూత్‌ను తహసీల్దార్ అలెగ్జాండర్, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, ఎస్‌ఐ గురు ప్రసాద్‌రెడ్డి శనివారం పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో 1,082 మంది పట్టభద్రులు, 46 మంది ఉపాధ్యాయులు ఓటు హక్కు వినియోగించుకోనున్నారన్నారు. ఏమైనా అసౌకర్యాలుంటే వాటిని సరిచేయాలని సిబ్బందికి సూచించారు. ఆర్‌ఐ ఆనందబాబు ఆచారి, వీఆర్వో ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చొరవతో నీటి సమస్య పరిష్కారం

తాడిపత్రి : స్థానిక పుట్లూరు రోడ్డు ఆర్టీటీ కాలనీలోని ఉస్మానియా మసీద్‌లో శనివారం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి చొరవతో నీటి సమస్య పరిష్కారమైంది. ఆర్టీటీ కాలనీలో నిర్మిస్తున్న మసీద్ కోసం వేసిన బోరు పనిచేయకపోవడంతో నీటి సమస్య ఉత్పన్నమైంది. సమస్య పరిష్కరించాలని ఎమ్మెల్యే ఎంపీటీసీ రవికుమార్‌కు సూచించారు. దీంతో రవికుమార్ సొంత డబ్బుతో పైప్‌లైన్‌తోపాటు కుళాయి వేయించి నీటి సరఫరా చేయించారు.

వీరభద్రస్వామిగా తాతార్యారూఢ స్వామి

గార్లదిన్నె: మర్తాడులో తాతార్యారూఢస్వామి తిరునాల్లో భాగంగా శనివారం స్వామి వీరభద్ర స్వామి రూపంలో భక్తులకు దర్శన మిచ్చారు. ఈసందర్భంగా ఆలయ అర్చకులు ఉదయం గంగపూజ, కలశస్థాపన, రుద్రయజ్ఞం, రుద్రాభిషేకం తదితర పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త ఆదినారాయణరెడ్డి స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. రాత్రి సహస్ర బిల్వార్చన, పూర్ణాహుతి చేశారు. ఆలయ కమిటీ సభ్యులు అన్నదానం నిర్వహించారు. అనంతరం స్వామిని ప్రత్యేకంగా అలంకరించి రథం పై ఉంచి గ్రామ పురవీధుల్లో ఊరేగించారు.

అంకితభావంతో పని చేయండి


మాట్లాడుతున్న ఆర్‌డీ పీవీవీఎస్.మూర్తి

గుంతకల్లుటౌన్: వార్డు సచివాలయ కార్యదర్శులు అంకితభావంతో పని చేయాలని మున్సిపల్ ఆర్డీ పీవీవీఎస్ మూర్తి పేర్కొన్నారు. శనివారం సాయంత్రం మున్సిపల్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన ఆర్డీ కౌన్సిల్ హాల్‌లో వివిధ విభాగాల అధికారులు, వార్డు అడ్మిన్, ప్లానింగ్, ఎమినిటీ సెక్రటరీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌డీ మాట్లాడుతూ వార్డు సచివాలయాల ద్వారా ఎలాంటి అక్రమాలకు తావులేకుండా పారదర్శకంగా సేవలందించాలన్నారు. వార్డు ఎమినిటీ సెక్రటరీలు విధుల్లో చేరి మూడేళ్లవుతున్నా ఇప్పటికీ చాలా మందికి ఎం–బుక్ రికార్డు చేయడం రాకపోతే ఎలా అని ప్రశ్నించారు. వార్డు ప్లానింగ్ కార్యదర్శులు ఆయా వార్డు సచివాలయాల పరిధిలో హౌస్‌హోల్డ్ మ్యాపింగ్‌లను పూర్తి చేయడంతో పాటు ఏరియా డెవలప్‌మెంట్ ప్లాన్లను సిద్ధం చేయాలని చెప్పారు. అనధికార లేఔట్లు, అక్రమ కట్టడాలు గుర్తించి అధికారుల ద్వారా తగు చర్యలకు ఉపక్రమించాలన్నారు. స్థానిక సంస్థల ఆదాయ బలోపేతానికి పాటుపడాలన్నారు. వార్డు అడ్మిన్లు బకాయిల విషయంలో నిర్లక్ష్యం చేయరాదని, ఆస్తి,నీటి పన్నులను నెలాఖరులోగా వసూలు చేసి మున్సిపాల్టీ అభివృద్ధికి పాటుపడాలని ఆయన సూచించారు. అంతకుముందు ఆయన వివిధ విభాగాల అధిపతులతో సమీక్ష నిర్వహించి, రికార్డులను పరిశీలించారు. మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న, ఎంఈ విశ్వనాథ్, ఏసీపీ కెఎండీ.ఇసాక్, ఏఓ రవిచంద్ర, ఆర్‌ఓ నాసిర్‌హుసేన్, మెప్మా టీపీఆర్‌ఓ మోహన్ పాల్గొన్నారు.

సచివాలయాల తనిఖీ


వార్డు సచివాలయ సిబ్బందికి సూచనలిస్తున్న కమిషనర్ శేషన్న

గుంతకల్లుటౌన్: పట్టణంలోని 4, 11వ వార్డు సచివాలయాలను మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న శనివారం తనిఖీ చేశారు. కార్యదర్శులు, వాలంటీర్ల హాజరు పట్టికలతో పాటు పలు రికార్డులను పరిశీలించారు. సంక్షేమ పథకాలు అమలవుతున్న తీరుతెన్నుల గురించి ఆయన ఆరాతీశారు. ఆయుష్మాన్ భారత్ లబ్ధిదారుల నమోదు, స్పందన ఫిర్యాదుల పరిష్కారం గురించి అడిగి తెలుసుకున్నారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

మాన్యం భూములు ఆక్రమిస్తే చర్యలు

గార్లదిన్నె: మాన్యం భూములు ఆక్రమిస్తే చర్యలు తప్పవని మండల ఇన్‌చార్జ్ ఈఓ బాబు పేర్కొన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఎగువపల్లి వద్ద 259 సర్వేనంబర్‌లో 7.71 ఎకరాలు పుష్పగిరి మాన్యం ఉందన్నారు. అందులో ఎగువపల్లికి చెందిన రామకృష్ణ అనే రైతు ఏటా శిస్తు చెల్లించి పంటలు సాగుచేసుకుంటున్నారన్నారు. అయితే సీపీఎం ఆధ్వర్యంలో నాయకులు దేవుని మాన్యం భూమిలో అనుమతి లేకుండా కొట్టాలు వేస్తున్నారని, దీనిపై పోలీసులు, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశామన్నారు. ఇదిలా ఉండగా మాన్యం భూమికి సంబంధించి రెవెన్యూ రికార్డుల్లో ఎలాంటి సమాచారం లేదని సీపీఎం నాయకులు నాగరాజు, చెన్నారెడ్డి తెలిపారు.

ఎన్నికల కోడ్ అమలు తీరు పరిశీలన


బాలాపురం సచివాలయంలో ఎన్నికల కోడ్ అమలుపై సూచనలిస్తున్న అధికారులు

పుట్లూరు: మండలంలోని బాలాపురం గ్రామ సచివాలయంలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలు తీరును ఎంపీడీఓ యోగానందరెడ్డి, ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి వరప్రసాద్, ఏఎస్‌ఐ చితంబరి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సిబ్బందిని ఆదేశించారు. ఎవరైనా ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తే తమకు సమాచారం అందించాలని సచివాలయ సిబ్బందికి సూచించారు.

యల్లనూరు: ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో యల్లనూరు 1,2, పెద్దమల్లేపల్లి, నిట్టూరు సచివాలయాలను శనివారం నియోజకవర్గ ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి వరప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు తీరుపై చర్చించారు. ఈనెల 13న జరిగే పోలింగ్ ప్రక్రియ గురించి సచివాలయ ఉద్యోగులతో కాసేపు మాట్లాడారు. ఆయా గ్రామాల్లోని ఆర్‌బీకే, సచివాలయాలను పరిశీలించారు. ఏఎస్‌ఐ చిదంబరి, ఈఓఆర్డీ విజయశేఖర్‌నాయుడు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

నెట్టికంటుడి సన్నిధిలో అదనపు కమిషనర్


అదనపు కమిషనర్ దంపతులకు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేస్తున్న దృశ్యం

గుంతకల్లు రూరల్: రాష్ట్ర దేవదాయశాఖ అదనపు కమిషనర్ రామచంద్ర మోహన్ దంపతులు శనివారం సాయంత్రం కసాపురం నెట్టికంటి ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ దంపతులకు ఆలయ అధికారులు, అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అర్చకులు అదనపు కమిషనర్ దంపతులకు స్వామి తీర్థప్రసాదాలు, పట్టువస్త్రాలను అందజేశారు. ఆలయ ఏఓ డీ.వెంకటేశ్వరరెడ్డి, డీసీ రామాంజనేయులు ఉన్నారు.

తాడిపత్రి టౌన్: స్థానిక చింతల వెంకటరమణస్వామి ఆలయాన్ని శనివారం దేవదాయశాఖ అదనపు కమిషనర్ రామచంద్ర మోహన్ దంపతులు దర్శించుకున్నారు. ఆనందవల్లి నాయక, చింతల వెంకటరమణస్వామిని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ శిల్ప సంపదను తిలకించారు. డీసీ రామాంజనేయులు, ఈఓ సుబ్రమణ్యం, ఆలయ చైర్మన్ బాణా నాగేశ్వరరెడ్డి, కమిటీ సభ్యులు సంజన్న, మధ్యాలత, ఆలయ ప్రధాన అర్చకుడు మురళీ స్వామి పాల్గొన్నారు.

ఏపీ దేశంలోనే మొదటి స్థానంలో నిలుస్తుంది

గుంతకల్లు రూరల్: మూడున్నరేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి త్వరలోనే రాష్ట్రాన్ని దేశంలోనే నంబర్‌వన్‌గా నిలుపుతారని జాతీయ బీసీ సంఘం అధ్యక్షుడు డేరంగుల ఉదయ్ కిరణ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విశాఖపట్టణంలో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ కార్యక్రమం విజయవంతం అయిందని పేర్కొన్నారు. దేశవిదేశాల్లోని అతిరథ మహారథులు ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు రావడం ముఖ్యమంత్రి సాధించిన ఘన విజయమని తెలియజేశారు. గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్‌లో వచ్చిన పెట్టుబడులతో రాష్ట్రం ఎంతో వేగంగా అభివృద్ధి చెందుతుందని ధీమా వ్యక్తం చేశారు.

వైభవంగా ఓబులేశుడి జాతర


ఓబులేశు స్వామిని ఎడ్లబండిపై ఊరేగిస్తున్న గ్రామస్తులు

యల్లనూరు: మండల కేంద్రంలో శనివారం ఓబులేశుడి జాతర వైభవంగా జరిగింది. నరసింహ స్వామి గుడిలోని ఓబులేశుని ఉత్స విగ్రహాన్ని ఎడ్లబండిపై ఉంచి పురవీధుల్లో ఊరేగించారు. ఉదయం స్వామికి ప్రత్యేక పూజలు చేసి అనంతరం తీర్థప్రసాదాలను పంచిపెట్టారు. మధ్యాహ్న సమయంలో ఓబులేసుడి స్వామిని ఎడ్లబండిపై ఊరేగింపుగా బొప్పేపల్లి కోనలోని ఓబులేశుని స్వామి ఆలయానికి తీసుకెళ్లారు. శనివారం రాత్రి విగ్రహంతోపాటు గ్రామస్తులు నిద్ర చేసి ఆదివారం వేకువ జామున గ్రామంలోకి వస్తారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు గ్రామదేవత పెద్దమ్మ గుడిలో మూగజీవాలను బలిదానం చేయనున్నారు. ఏటా వాల్మీకులు జాతరను అంగరంగ వైభవంగా జరుపుకుంటారు. కార్యక్రమాన్ని తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

ఇంటింటా ఫీవర్ సర్వే


సర్వే నిర్వహిస్తున్న వైద్యారోగ్యశాఖ సిబ్బంది

గుంతకల్లు రూరల్: వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలో శనివారం అయ్యవారుపల్లిలో ఇంటింటా ఫీవర్ సర్వే చేపట్టారు. గ్రామంలో రెండు రోజుల క్రితం డెంగీ కేసు నమోదు అయిన నేపథ్యంలో వైద్యారోగ్యశాఖ సిబ్బంది అప్రమత్తమయ్యారు. గ్రామానికి చేరుకుని ఇంటింటికీ తిరిగి జ్వర లక్షణాలు ఉన్న వారి రక్త నమూనాలు సేకరించారు. సర్పంచ్ వెంకటలక్ష్మి, సెక్రటరీ గోవిందురెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలో పారిశుధ్య పనులు చేపట్టారు. దోమల నివారణకు నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో మందు చల్లారు. ప్రజలు నీరు నిల్వ నిలువ లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అవగాహన కల్పించారు.

నిత్యాన్నదాన సత్రానికి విరాళం

గుంతకల్లు రూరల్: కసాపురం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న లక్ష్మీనారాయణ స్వామి ఆలయ నిత్యాన్నదాన సత్రానికి శనివారం ఓంశాంతి ప్రసాద్ అనే వ్యక్తి రూ.50,116 విరాళం అందజేశారు. ఈ సందర్భంగా టీపీఆర్ చారిటబుల్ ట్రస్టు అధినేత పరశురాముడు దాత ఓంశాంతి ప్రసాద్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు. కసాపురం ఎస్‌ఐ గోపాలుడు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించండి


ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో జొన్నలగడ్డ పద్మావతి


పామిడిలో ప్రచారం చేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ

బుక్కరాయసముద్రం: వైఎస్సార్‌సీపీ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థులు వెన్నపూస రవీంద్రారెడ్డి, రామచంద్రారెడ్డిని గెలిపించాలని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, ఏపీ ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరి సాంబశివారెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ కోరారు. శనివారం వారు మండల కేంద్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఓటర్ల ఇంటికి వెళ్లి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఎంపీపీ సునీత, జెడ్పీటీసీ భాస్కర్, సర్పంచ్ పార్వతి, సొసైటీ అధ్యక్షుడు గువ్వల వెంకటరెడ్డి, నాయకులు ఆలూరి రమణారెడ్డి, అశోక్‌కుమార్, మండల కన్వీనర్ అంకే నరేష్, ఉప సర్పంచ్ వరలక్ష్మి, జేసీఎస్ మండల కన్వీనర్ బయపరెడ్డి, గువ్వల రాజశేఖర్‌రెడ్డి, ఎంపీటీసీ కాలవ వెంకటలక్ష్మి, పూల నారాయణస్వామి, చికెన్ నారాయణస్వామి, బుల్లే నారాయణస్వామి, కొండమ్మ, పురుషోత్తం, కొండన్న శ్రీనివాస రెడ్డి, సాకే లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

గుత్తి: ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ గ్రాడ్యుయేట్ అభ్యర్థి వెన్నపూస రవీంద్రా రెడ్డి, టీచర్స్ అభ్యర్థి రామచంద్రారెడ్డిని గెలిపించాలని శనివారం వైఎస్సార్‌సీపీ శ్రేణులు విస్తృతంగా ప్రచారం నిర్వహించాయి. పట్టణ కన్వీనర్ పీరా, పట్టణ సచివాలయ కన్వీనర్ రంగస్వామి, మున్సిపల్ కౌన్సిలర్లు వరదరాజులు, వాల్మీకి శివ, కేవీ రమణ, ఫరూక్, నరేష్‌ల ఆధ్వర్యంలో పాఠశాలలు, కళాశాలలు, తహశీల్దార్, ఎంపీడీఓ, మున్సిపల్ కార్యాలయాలు, బార్ అసోసియేషన్ కార్యాలయంలో ప్రచారం చేపట్టారు. వార్డు ఇన్‌చార్జ్‌లు మర్తాడు అన్వార్, జీపు రమణ, హమాలి రామాంజి, అరటి పండ్ల చంద్ర, సునీల్, అబ్దుల్, రమేష్‌రెడ్డి, చెన్నాజీ, పూల మహమ్మద్, ఆటో షాషావలి తదితరులు పాల్గొన్నారు.

గుత్తి రూరల్: వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థులు వెన్నపూస రవీంద్రారెడ్డి, రామచంద్రారెడ్డిలను గెలిపించాలని రాయలసీమ విమోచన సమితి జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి శనివారం పెద్దొడ్డి, అబ్బేదొడ్డి, పి.ఎర్రగుడి గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలు, సచివాలయాలలో ప్రచారం నిర్వహించారు. ఆర్‌వీఎస్ నాయకులు కృష్ణారెడ్డి, కోటేశ్వరరావు, శేషారెడ్డి, జ్ఞానేశ్వర్ రావు, కాశీరావు, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

తాడిపత్రి టౌన్ : వైఎస్సార్ సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఆఖండ మెజార్టీతో గెలిపించాలని వైఎస్సార్ సీపీ నాయకులు ఓటర్లను అభ్యర్థించారు. స్థానిక యల్లనూరు రోడ్డు, కృష్ణాపురం జీరోరోడ్డు, పుట్లూరు రోడ్డు, సంజీవనగర్‌లోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, కళాశాలల్లో శనివారం మార్కెట్టు యార్డ్ వైస్ చైర్మన్ ఓబుళరెడ్డి, కౌన్సిలర్ ఆకుల చిన్ననాగిరెడ్డి నాయకుడు కేశవరెడ్డి ఓటర్లను అభ్యర్థించారు.

యాడికి: ఎమ్మెల్సీ ఎన్నికల్లో పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల స్థానం నుంచి వైఎస్సార్‌సీపీ తరఫున బరిలో ఉన్న వెన్నపూస రవీంద్రారెడ్డికి మద్దతు ఇవ్వాలని వైస్ ఎంపీపీ చెన్నప్ప, జేసీఎస్ కన్వీనర్ శివ ప్రసాద్ కోరారు. శనివారం కమలపాడు, చింతలాయపల్లె గ్రామాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నాయకులు రామయ్య, హరీష్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

గుంతకల్లు రూరల్: వైఎస్సార్‌సీపీ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థులు వెన్నపూస రవీంద్రారెడ్డి, రామచంద్రారెడ్డిని గెలిపించాలని వైఎస్సార్‌సీపీ నాయకులు కోరారు. సచివాలయ మండల కన్వీనర్ గోవిందు నాయక్, ఎంపీపీ బీవీ మాధవి, వైస్ ఎంపీపీ చింబిలి ప్రభావతి, మాజీ ఎంపీటీసీ జయరామిరెడ్డి ఆధ్వర్యంలో శనివారం దోనిముక్కల, మల్లేనిపల్లి, పులగుట్టపల్లి, నెలగొండ, జి.కొట్టాల గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌షీపీ మండల కన్వీనర్ మోహన్‌రావు, కొంగనపల్లి ఎంపీటీసీ హరి, నక్కనదొడ్డి ఎంపీటీసీ ఆంజనేయులు, వైటీ.చెరువు సర్పంచ్ సోనియా, కో ఆప్షన్ సభ్యుడు సిపాయి బాషా, పాతకొత్తచెరువు రాము ఆధ్వర్యంలో వైటీ.చెరువు, గొల్లలదొడ్డి,దంచర్ల, పాతకొత్తచెరువు, నక్కనదొడ్డి, తిమ్మాపురంలో ఓట్లను అభ్యర్థించారు.

యల్లనూరు: పశ్చిమ రాయలసీమ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు ఈశ్వరరెడ్డి కోరారు. శనివారం ఆయన పట్టభద్రులను ఓట్లు అభ్యర్థించారు.

తాడిపత్రి టౌన్: స్థానిక సుంకులమ్మపాలెంలో శనివారం వైఎస్సార్ సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డికి మద్దతుగా వైఎస్సార్ సీపీ వికలాంగుల విభాగం జిల్లా అధ్యక్షుడు రంగనాథరెడ్డి ప్రచారం చేశారు. రవీంద్రారెడ్డి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు.

గుంతకల్లుటౌన్: పశ్చిమ రాయలసీమ పట్టభద్రులు, ఉపాధ్యాయ స్థానాలకు పోటీచేయనున్న వెన్నపూస రవీంద్రారెడ్డి, ఎం.వీ.రామచంద్రారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని వైఎస్సార్‌సీపీ నాయకులు కోరారు. శనివారం పట్టణంలోని వార్డుల్లో వారు పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఇళ్లకు వెళ్లి గడిచిన మూడున్నరేళ్ల పాలనలో జగనన్న అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని వివరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, కోఆప్షన్‌సభ్యులు, వార్డు ఇన్‌చార్జ్‌లు, పార్టీ అనుబంధ సంఘాల నేతలు పాల్గొన్నారు.

పామిడి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం వైఎస్సార్‌సీపీ పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రరెడ్డి గెలుపు కోసం జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె, పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎల్ మధుసూదన్ రెడ్డి, పామిడి మండల సచివాలయ పట్టణ, రూరల్ కన్వీనర్లు బీ ఆసిఫ్, ఎం కుమార్ రెడ్డి, జోజోడే కుమార్ తదితరులు పాల్గొన్నారు.